

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 81 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 12, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# చారిత్రాత్మక సమావేశం..

# శాశ్వత పరిష్కారం !



## వర్గీకరణ లోపాల సవరణకు సీఎంతో సమావేశమైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

ప్రధాన అంశాలను కూలంకుషంగా చర్చించారు

వర్గీకరణ నిర్ణయం ఆమోదాన్ని సీఎం గొప్పతనంగా అభివర్ణించిన ఎంకేఎమ్

అభ్యంతరాలను సబ్ కమిటీకి కూడా సమర్పించాలని సూచించిన సీఎం

తెలంగాణ అభివృద్ధిలో సహకరించాలని ఎంకెఎమ్ కోరిన సీఎం

మందకృష్ణ మాదిగ తెలిపిన వివరాలను లిఖితపూర్వకంగా రాసుకున్న సీఎం

సీఎం ముందు చూపులో చరిత్ర దాగుంది

సున్నితమైన అంశాన్ని చాకచక్యంగా సవరించుకోవాలి

తెలంగాణ అభివృద్ధికి సోదర భావంతో సంపూర్ణంగా సహకరిస్తాం ఎంకేఎమ్ : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న చరిత్ర కలిగిన కలయిక తిరుగులేని విధంగా జరిగిందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.ఎస్సీ వర్గీకరణ ఎంత ప్రాముఖ్యమైన అంశమో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం పట్ల ఎస్సీలోని అన్ని వర్గాల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉపకులాల ప్రతినిధులు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు,అంతా ఏకమై అత్యంత కీలకమైన సమావేశం ఏర్పాటు చేయడం పట్ల 60 ఏళ్ల చరిత్ర 30 ఏళ్ల పోరాటాలకు శాశ్వత పరిష్కారం లభించబోతుందని మేధావులు అభినందిస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎంత జటిలమైన సమస్యనైనా సానుకూలంగా వింటూ తగిన విధంగా సామరస్యబద్ధంగా పరిష్కారాన్ని చూపించడం కోసం పడుతున్న ప్రయాస అభినందనీయమన్నారు.ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ నివేదికతో పాటు విశ్రాంత సిట్టింగ్ జడ్జ్ సూచనల మేర అందరికీ న్యాయం జరిగే విధంగా అత్యవసర క్యాబినెట్ సమావేశం - మిగతా 3లో..



# సిఎంను కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్

యువకుని ఎదుగుదలను అభినందించిన సీఎం

జై భీమ్ సంస్థ నిష్పక్షపాతిగా పనిచేస్తుంది

జై భీమ్ పత్రికను ప్రతి రోజు చదువుతున్న సిఎం

ప్రజా అభివృద్ధిలో జర్నలిస్టులు కూడా పాలుపంచుకోవాలి

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మంగళవారం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిసారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా అభినందనలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా చరిత్ర పోరాటాలు చేసిన ఎస్సీ కుల వర్గీకరణను సమర్థవంతంగా సమస్యలు తలెత్తకుండా పరిష్కరించి అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ప్రధాన భూమిక పోషించిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంలో జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి భుజం మీద చేయి వేసి చిరునవ్వుతో పలకరిస్తూ రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉందని అభినందించారు.కామారెడ్డిలో ఎన్నికల బరిలో నిలిచిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. జై భీమ్ దినపత్రికలోని వార్తలను ప్రతిరోజు చదువుతున్నానంటూ ప్రేమ అనురాగాలతో ఆప్యాయతతో చిరునవ్వుతో అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నిజాయితీగల అభివృద్ధి పట్ల జై భీమ్ సంస్థ నిష్పక్షపాతిగా వ్యవహరిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గో హెడ్ అంటూ ఆప్యాయతగా దగ్గర తీసుకొని ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సీఎం సూచించారు.సీఎంను కలిసిన ప్రత్యేక కలయికలో తన భవిష్యత్తు రాజకీయ అవకాశాలపై ప్రజాసేవ కోసం పాటుపడగల నమ్మకత్వాన్ని సీఎం ముందు జై భీమ్ సంస్థల చైర్మన్ ప్రదర్శించినట్లు ప్రముఖులంతా చర్చించుకోవడం విశేషం.రానున్న కాలంలో ప్రభుత్వం తరపున రాజకీయంలో జై భీమ్ సంస్థల చైర్మన్ ప్రత్యక్షంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.



# ఆత్మీయ విందులో పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ


బోజన విందును ఇచ్చిన జుక్కల్ ఎమ్మెల్యే

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,డాక్టర్ బరిగెల శివని సత్కరించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు లభించడంతోపాటు సుదీర్ఘ కాలంగా నడిపించిన ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయానికి ప్రధాన పాత్ర పోషించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు వారి స్వగృహానికి ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి గౌరవపూర్వకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మందకృష్ణ మాదిగ,జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతా రావు ఇరువురు జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ప్రముఖ గాయకులు మచ్చ దేవేందర్ పాటమ్మతోనే రాంబాబు,ఎన్వై అశోక్,సౌలు తదితరులు పాల్గొన్నారు.







జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE


# సంపాదకీయం

## వలసదారుల్ని వెనక్కు పంపలేరా?

అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారిని వెనక్కు పంపుతుంటే భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. దేశం లోకి చొరబడిన అక్రమవలసదారులను వెనక్కు పంపకుండా కాలయాపన చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం అసోం ప్రభుత్వంపై ఇటీవల ఆగ్రహించడం గమనార్హం. వారిని పంపించడానికి ముహూర్తం కోసం చూస్తున్నారా అని వ్యాఖ్యానించింది. 'వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా ఏదో తెలిసేవరకు మీరు ఎలా వేచి ఉంటారు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కు పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయం కోరుతూ ఎందుకు ప్రతిపాదనను సమర్పించలేదని నిలదీసింది. అక్రమవలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన వారు, అక్రమ వలసదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. అటువంటివారిలో 18,000 మంది భారతీయులున్నారని అమెరికా ప్రభుత్వం గుర్తించి వెనక్కు పంపడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మన దేశంలో అక్రమ చొరబాటుదారులుగా గుర్తించిన వారిని వెంటనే వెనక్కు పంపకుండా తీరని జాప్యం చేస్తున్న అసోం ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కలిగిన పశ్చిమబెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమవలసదారులను వెనక్కు పంపడం లేదు.ఎందుకనో వీరికి ఓటరు గుర్తింపు కార్డుతో సహా మిగతా ప్రయోజనాలన్నీ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుండడంలో రాజకీయ మతలబు ఏదో ఉందని విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, మతోన్మాదంతో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి ఆందోళనలు వస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి)ని తీసుకు వచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించిన వారిని వెనక్కు పంపే ప్రయత్నంలో డిటెన్షన్ సెంటర్లలో చేర్చింది. అలాంటి గుర్తించిన 63 మందిని వెనక్కు పంపకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుగా గుర్తించాక, వెనక్కు పంపించాల్సిందే. ఆర్టికల్ 21 ప్రకారం సుదీర్ఘకాలం డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించి ఉంచడం చెల్లదు. అందుకనే రెండు వారాల్లో వారిని తిరిగి వెనక్కు పంపేయాలని, అలా పంపించినట్టు అఫిడవిట్ సమర్పించాలని అసోం ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే అసోం సీనియర్ అధికారి వర్గాలు ఈ విషయంలో తామే నిర్ణయం తీసుకోలేమని, వారిని వెనక్కు పంపాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి తప్ప అసోం రాష్ట్రం స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కులేదని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసామని, మళ్లీ దీనిపై రాస్తామని అసోం అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే అక్రమవలసదారులను వెనక్కి పంపే ప్రక్రియను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) చేపట్టవలసి ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం.. ఎవరినైతే తిరిగి వెనక్కుపంపించడానికి మనం సిద్ధమవుతామో, వారిని చేర్చుకోడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. దేశంలోనే భారీ డిటెన్షన్ సెంటర్‌ను పశ్చిమ అసోం గోల్‌పరా జిల్లాలో 2023లో ఏర్పాటు చేయకముందు ఆరు జిల్లా జైళ్లు డిటెన్షన్ సెంటర్లుగా పనిచేసేవి. 2021 ఆగస్టులో అసోం ప్రభుత్వం ఈ కఠినమైన జైళ్ల వంటి డిటెన్షన్ సెంటర్లను మానవతా దృక్పథంతో తాత్కాలిక ఆశ్రయ శిబిరాలుగా మార్చింది. ప్రస్తుతం మటియా శిబిరంలో మాత్రమే విదేశీయులుగా ప్రకటించిన అక్రమ వలసదారులను ఉంచుతున్నారు. ఇక్కడ ఉండే మొత్తం 270 మంది అక్రమవలసదారుల్లో ఈ 63 మంది బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలుగా గుర్తించారు. ఇంకా మరో 750 మంది రెండేళు డిటెన్షన్‌లో ఉండిన తరువాత బెయిలుపై బయటపడ్డారు. వీరిలో చాలా మంది కోర్టుల్లో కేసులతో పోరాడుతున్నారు. కొవిడ్19 మహమ్మారి సమయంలో.. రెండేళ్లకు మించి డిటెన్షన్ సెంటర్లలో ఉంటున్న అక్రమవలసదారులను కొన్ని షరతులపై తక్షణం విడుదల చేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ వలసదారులు తాము వేరే దేశానికి చెందినవారమని నిరూపించుకున్నా లేదా సంబంధిత డాక్యుమెంట్లు చూపించినా వారిని వెనక్కు పంపడం సులువవుతుంది. అయితే అటువంటి ధ్రువపత్రాలు వారి వద్ద లేకుంటే అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువ. అలాగే తాము భారతీయులమని వాదించినప్పటికీ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనందున విదేశీ ట్రిబ్యునల్స్ వీరిని విదేశీయులుగా ప్రకటించినప్పుడు వారిని స్వస్థలాకు తిరిగి పంపించే ప్రక్రియ చాలా కష్టం. బంగ్లాదేశ్‌లో వలసదారులు ఎవరైనా తాము బంగ్లాదేశీయులమే అని క్షేత్రస్థాయిలో నిరూపించే ధ్రువపత్రాలు లేకుంటే వారిని తమ దేశంలో చేర్చుకోవడానికి అంగీకరించరు. ఇదే విధంగా రోహింగ్యాలను చేర్చుకోవడానికి మయన్మార్ ఒప్పుకోవడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1985లో కుదిరిన అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తరువాత అసోంలోకి ప్రవేశించిన వారిని నిబంధనల ప్రకారం అక్రమవలసదారులుగా పరిగణిస్తారు. వారిని వెనక్కు పంపిస్తారు.

## పెన్నీల తయారీ ఆపేయాలని ట్రంప్ నిర్ణయం

వాషింగ్టన్ : అమెరికా కరెన్సీలో అతితక్కువ విలువున్న పెన్నీ (సెంట్స్)లను కొత్తగా తయారు చేయడాన్ని నిలిపేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారు. ఒక నాణెం మింటింగ్‌కు రెండు పెన్నీల ఖర్చు వస్తోందని, ఇదంతా వృధా వ్యవహారంగా అభివర్ణించారు. ఈమేరకు ఆయన ట్రూత్‌సోషల్‌లో పోస్టు చేశారు. పెన్నీల తయారీ నిలిపివేయాలని ట్రెజరీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశా. మనగొప్ప దేశ బడ్జెట్ నుంచి వృధాను తొలగించండి. అది పెన్నీ అయినా సరే' అని ఆ పోస్టులో వెల్లడించారు. న్యూఆర్లిన్స్‌లో సూపర్‌బౌల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఆయన స్వయంగా వెళ్లి వీక్షించారు. ఈ ప్రయాణం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ , మస్క్ నేతృత్వం లోని డోజ్ ఇప్పటికే ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో పలు లోపాలను గుర్తించినట్టు వెల్లడించారు. వీటిని గమనించడం లేదని, లేకపోతే అమెరికాపై ఇప్పటికంటే తక్కువ భారం ఉండేదని వెల్లడించారు.



# పేదల్ని కొట్టే బడ్జెట్

ఈనెల 1న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి 2025-26 సంవత్సరానికిగాను రూ.50,65,345 లక్షల కోట్లతో పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు.గంటా పదిహేను నిమిషాల సాగిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖా మంత్రి నాలుగుసార్లకు పైగా బీహార్ రాష్ట్రానికి సంబంధించిన కేటాయింపుల గురించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మాట లేకపోగా, కేటాయింపులూ అరకొరే. వివిధ శాఖలకు కేటాయింపులు రూ.లక్షల కోట్లల్లో ప్రవేశపెట్టబడినా, వాస్తవ ఖర్చులు 26శాతం నుండి 46 శాతం వరకే. అధిక ధరలతో ప్రజల జీవనవ్యయం పెరిగిపోతూ ఉండగా, వీటిని తగ్గించడానికి ఏ రకమైన చర్యలు లేవు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కేటాయింపులు రైతుల అవసరాలకు తగ్గట్టుగా లేకపోగా, ఎరువుల ధరల సబ్సిడీలను తగ్గించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల గురించి రైతులు నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం విచారకరం. ఇదిలా ఉంటే దేశ అప్పు రూ.181లక్షల కోట్లకు చేరింది. ఇంకా విదేశీ రుణాలు మరో రూ.6లక్షల కోట్ల వరకు ఉంటాయి. ఈ బడ్జెట్‌లో రూ.12,76,338 లక్షల కోట్లు తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లింపులకే కేటాయించారు. ఇది సుమారు మూడు,నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది! అంటే, వడ్డీలకే ఇంత బడ్జెట్‌ను కేటాయిస్తే అసలు చెల్లించడానికి ఎన్ని దశాబ్దాలు కావాలి? ఇదంతా ఎక్కడినుంచి తెస్తారు? దేశ ప్రజలపై భారాలు వేసే కదా! ఇది పౌర సమాజం ఆలోచించాలి.


ప్రజల కనీస అవసరాలైన ఇండ్లు, విద్య, వైద్యం విషయంలో ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తూ తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పన్నుల భారాలు ప్రజల జీవితాలకు గుదిబండలా మారాయి. జీఎస్‌టీ ప్రవేశపెట్టినప్పుడు నెలకు రూ. 60వేల కోట్లుగా ఉన్న పన్నులు, గత నెల రూ.1,92,000 కోట్లకు చేరుకున్నాయి. కనపడిన ప్రతి వస్తువుపై జీఎస్‌టీ పేరుతో పన్నులు విధించడం బ్రిటీష్ కాలంనాటి పన్నుల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయి. ఆనాడు మహిళలు రవికలు వేసుకోవాలన్నా పన్ను, అడవిలో కట్టెలు కొట్టుకోవాలన్నా పన్ను, ఉప్పుపై పన్ను, ఈ విధంగా కనపడిన ప్రతిదానిపై పన్నులు విధిస్తే, ఆ రోజు ప్రజలు పన్నుల భారాలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడి, విజయాలు సాధించుకుని బ్రిటీష్ ప్రభుత్వాన్ని దేశం నుండి వెళ్లగొట్టిన చరిత్ర భారతీయులది. నేడు పసి పిల్లలు తాగే పాల ప్యాకెట్లపై ప్రాథమిక దశలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పెన్సిల్, రబ్బర్‌పై కూడా పన్నులు వేస్తూ అనాగరికంగా ప్రవర్తిస్తున్న పరిస్థితి నేడు ఉన్నది. లక్షలాదిగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే విషయం ఆలోచించకుండా, నిరుద్యోగులు ఉద్యోగాలకై చేసే దరఖాస్తులపై కూడా పన్నులు విధించడం దారుణం. గత పదేండ్లలో ఐదు కోట్లకు పైగా పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చినట్లుగా చెపుతున్న కేంద్రం రాబోయే రోజుల్లో మరో కోటికి పైగా గృహాలను నిర్మిస్తామని తెలియజేసింది. కానీ వాస్తవంలో పేద ప్రజల ఇండ్ల నిర్మాణానికి ప్రతి గృహానికి కేంద్రం తరపున పట్టణాల్లో రూ.లక్షా 50వేలు, గ్రామాల్లో రూ.75వేలు మాత్రమే కేటాయిస్తున్నది. మిగతా ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. కానీ మధ్య తరగతి స్వంతంగా ఇల్లు నిర్మించుకోవాలంటే సిమెంట్‌పై 28 శాతం, ఇనుముపై 18 శాతం, ఇంటికి సంబంధించిన పింగాణి సామాగ్రి, ఇతర వస్తువులపై 18 శాతం జీఎస్‌టీ రూపేణా వసూలు చేస్తున్నది. అపార్ట్ మెంట్లల్లో ఫ్లాట్ కొనుక్కోవాలన్నా రిజిస్ట్రేషన్ సందర్భంగా జీఎస్‌టీ వసూళ్లు చేస్తున్నది. ఇది మధ్య తరగతి స్వంత ఇండ్ల కలను నీరుగార్చేదిగా ఉన్నది.

సినిమా హాల్లో చిన్నపిల్లలు, పెద్దలు విరామ సమయంలో ఇష్టంగా తినే పాప్‌కార్న్‌పై మూడు రకాల జీఎస్‌టీలను విధించడం ఈ మధ్యనే చూసాము. కార్మికులు తమ నిజ వేతనాలు కోల్పోతూ, పిల్లల విద్య, వైద్యం, ఇతర ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ జీవితాలు దుర్భరంగా గడుపుతున్న పరిస్థితులు నేడు నెలకొన్నాయి. వారు తమ వేతనాలు నెలకు కనీసంగా రూ.26వేలు చేయాలని చేస్తున్న డిమాండ్లు పరిష్క రించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి పేరుతో 500లకు పైగా స్మార్ట్ సిటీలు, 100కు పైగా అమృత్ సిటీలను ప్రకటించి వాటి అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఏమీ చేయలేదు. గతేడాది పట్టణాభివృద్ధికి రూ.82,577 కోట్లు ప్రక టించగా, ఈ ఏడాది అతి కొద్ది మొత్తం పెంచి రూ.96,777 కోట్లు కేటాయించారు. పట్టణాల్లో ప్రజల ప్రాథమిక అవసరాలైనా నీరు, డ్రెయినేజీ, విద్యుత్, రోడ్లు, గృహ అవసరాలకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రజా రవాణా విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చకపోగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్రీకరిస్తున్నట్లుగా తెలియజేశారు. పట్టణాభివృద్ధికి కేటాయించిన మొత్తాలు జీడీపీలో 0.3 శాతం మాత్రంగానే ఉన్నాయి. ఈ బడ్జెట్ అంతా కూడా పేదల్ని కొట్టి, పెద్దలకు పెట్టే బడ్జెట్‌లాగే ఉంది. ఇది ఏమాత్రం ప్రజల బతుకుల్ని మార్చదు, కొనుగోలుశక్తిని అంతకన్నా పెంచదు. అందుకే బడ్జెట్‌ను వెంటనే సవరించాలి. ప్రజోపయోగ కార్యక్రమాలపై కేంద్రీకరణ జరగాలి. కార్పొరేట్ రంగానికి ఇస్తున్న రాయితీలను తగ్గించి, వారి ఆదాయాలపై నాలుగు శాతం పన్నును విధించాలి. ఈ అసంబద్ధ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాలో కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృత్తిదారులు, ఇతర కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలి.

## అమెరికాలో కెనడా 51వ రాష్ట్రం

### కావాలని కోరుకుంటున్న ట్రంప్

వాషింగ్టన్: కెనడా 51వ రాష్ట్రంగా మారాలని తాను తీవ్రంగా కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూపర్ బౌల్ ప్రీషోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అది ఆదివారం ప్రసారం అయింది. కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఇటీవల సూచించినట్లుగా, కెనడాను విలీనం చేసుకోవడం గురించి మీరు మాట్టాడటం 'నిజమైనదేనా' అని ఫాక్స్ న్యూస్ ఛానెల్‌కు చెంది బ్రెట్ బేయర్ అడిగినప్పుడు ట్రంప్ 'అవును..అది నిజమే' అన్నారు. 'కెనడాకు మనం సంవత్సరానికి 200 బిలియన్ల డాలర్లు కోల్పోతున్నాము కాబట్టి అది 51వ రాష్ట్రంగా మారడం మంచిదని నేను భావిస్తున్నాను. మనం కెనడాకు సబ్సిడీగా సంవత్సరానికి 200 బిలియన్ల డాలర్లను చెల్లిస్తున్నాము. దానిని నేను కొనసాగనివ్వను' అని ట్రంప్ వివరించారు. వాస్తవానికి అమెరికా కెనడాకు సబ్సిడీ ఇవ్వడం లేదు. చమురు వంటి వస్తువులతో సహజ వనరులు అధికంగా ఉన్న ఆ దేశం నుంచి అమెరికా ఉతత్తులను కొనుగోలు చేస్తోంది. ఇటీవలి సంవత్సరాలలో వస్తువుల వాణిజ్య అంతరం 2023 నాటికి 72 బిలియన్ల డాలర్లకు పెరిగింది. ఈ లోటు కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఇంధన దిగుమతులను ప్రతిబింబిస్తోంది. కెనడా వద్ద అపార సహజ వనరులు ఉన్న కారణంగానే అమెరికా ఆ దేశాన్ని తమ దేశంలో 51వ రాష్ట్రంగా కలుపుకోవాలని చూస్తోందని కెనడా ప్రధాని ట్రూడో అన్నట్లు సిబిసి పేర్కొంది.మెక్సికో, కెనడా నుంచి చేసుకునే దిగుమతులపై 25 శాతం దిగుమతుల సుంకాలు విధించాలనుకుంటున్నాడు.



అయితే దానిని 30 రోజులపాటు ఆపడానికి గత వారం ట్రంప్ అంగీకరించారు. ట్రంప్ స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లను విధించనున్నట్లు సోమవారం తెలిపారు. మిలియనీర్ ఎలాన్ మస్క్ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ'(డిఓజిఈ)ని కూడా ట్రంప్ సమర్థించారు. ట్రంప్ ఇటీవల చేసిన డ్యాన్స్ సామాజిక మాధ్యంలో పాపులర్ మీమ్ కావడం గురించి అడిగినప్పుడు ట్రంప్ 'అదేమిటో నాకు తెలియదు' అన్నారు.

## బిజెపి ఎమ్మెల్యేల్లో నుంచే తదుపరి ఢిల్లీ సిఎం

న్యూఢిల్లీ :

ఆప్ దశాబ్దపు పాలనను అంతం చేసి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించి రెండు రోజులు గడిచాయి. బిజెపి తమ ముఖ్యమంత్రి (సిఎం) అభ్యర్థిని ఇంకా ప్రకటించవలసి ఉండడంతో ఆ పదవి కోసం పలు పేర్లు వినవస్తున్నాయి. వారిలో ఎంఎల్ఎలు కానివారు కొందరు ఉన్నారు. ఈ సస్పెన్స్ నడుమ తదుపరి ఢిల్లీ ముఖ్యమంత్రి ఎంఎల్ఎల నుంచే ఉంటారని పార్టీ వర్గాలు సూచించాయి. న్యూఢిల్లీ స్థానంలో ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన విశిష్ట ఘనత సాధించిన పర్వేష్ వర్మ పేరు సిఎం పదవికి ప్రధానంగా వినిపిస్తోంది. గతంలో పశ్చిమ ఢిల్లీ నుంచి రెండు సార్లు ఎంపిగా ఉన్న పర్వేష్ వర్మ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. సిఎం పదవికి పేర్లు వినిపిస్తున్న ఇతర నేతల్లో ఢిల్లీ బిజెపి మాజీ అధ్యక్షుడు, మాలవీయ నగర్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎ సతీస్ ఉపాధ్యాయ్, పార్టీ సీనియర్ నేత విజేందర్ గుప్తా, కొత్తగా ఎన్నికైన జనక్‌పురి ఎంఎల్ఎ ఆశిష్ సూద్, ఉత్తమ్ నగర్ ఎంఎల్ఎ పవన్ శర్మ ఉన్నారు. అయితే, సిఎం పదవికి ఎంపిక చేసేటప్పుడు బిజెపి ఊహాగానాలను తోసిపుచ్చి. ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకోవడం కద్దు. ఆ పదవికి మహిళా ఎంఎల్ఎ ఒకరిని కూడా పరిశీలించవచ్చునని పార్టీ వర్గాలు సూచించాయి. బిజెపి నుంచి కొత్తగా ఎన్నికైన 48 మంది ఎంఎల్ఎలలో నలుగురు మహిళలు ఉన్నారు. వారు నీలమ్ పహల్వాన్, రేఖా గుప్తా, పూనమ్ శర్మ, శిఖా రాయ్. బిజెపి కుల సమీకరణాలను కూడా పరిశీలించవచ్చునని, షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సి) నుంచి ఒక ఎంఎల్ఎను ఎంచుకోవచ్చునని ఆ వర్గాలు సూచించాయి. బిజెపి ఎంఎల్ఎలలో నలుగురు ఎస్‌సిలు రాజ్ కుమార్ చౌహాన్, రవికాంత్ ఉజ్జయిన్, రవీందర్ ఇంద్రాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్ ఉన్నారు. 70 మంది సభ్యుల అసెంబ్లీలో బిజెపి 48 సీట్లను గెలుచుకున్న కొన్ని గంటల తరువాత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా ముందు అనుసరించవలసిన మార్గంపై చర్చించారు. ఆ మరునాడు నడ్డా ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించేందుకు తన నివాసంలో అమిత్ షాతో భేటీ అయ్యారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళుతున్నందున ఆయన తిరిగి వచ్చిన తరువాత కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని బిజెపి వర్గాలు తెలిపాయి. కాగా, 26 ఏళ్ల తరువాత రాజధానిలో అధికారంలోకి తిరిగి వచ్చినందుకు సూచనగా బిజెపి వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహిస్తుందని పార్టీ వర్గాలు సూచించాయి. ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరినీ ఆ కార్యక్రమానికి ఆహ్వానించవచ్చు.

## క్రిమినల్ కేసులున్నా..ప్రజాప్రతినిధులా?

న్యూఢిల్లీ : ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతం పై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేత లు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉ పాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జ స్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూ డిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపిం ది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అ మికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దే శంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధ ర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉ ద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీ వ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్య లు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్న త పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రా ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.



# నీలోఫర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**27 వారాల గర్భవతికీ అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడిన నీలోఫర్ వైద్యులు. డాక్టర్లను అభినందించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ .**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)



అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగిప్రాణాన్ని కాపాడిన నిలోఫర్ వైద్యులను రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన పేషంట్ వి కవిత(35)కు ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నిలోఫర్ ఆసుపత్రి యూరాలజిస్ట్ డాక్టర్లు తీవ్రంగా శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స ద్వారా హిస్టరీ విత్ బ్లాడర్ ను రిపేర్ చేశారు. ఈ నెల 1వ తేదీన రక్తస్రావంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నుండి నీలోఫర్ హాస్పిటల్ కి వైద్యం కోసం వచ్చిన 27 వారాల గర్భవతి అయిన కవితకు ఇన్ బ్రాకెట్స్ జి ఫోర్, ప్లాసెంటా పర్క్రిటా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని నీలోఫర్ వైద్యులు గుర్తించి రోగికి ఈ 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్, మూత్రాశయం మీద ఉన్న అద్దె చీలికలను యూరాలజిస్ట్ వైద్యులు సరి చేశారు. ఈ క్రమంలో ఒక కిలో బరువు ఉన్న మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ప్రస్తుతం ఎన్ఐసియు విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.ప్రస్తుతం తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సలో నీలోఫర్ గైనకాలజిస్టు, యూరాలజిస్టులో పాల్గొని విజయవంతంగా శస్త్ర చికిత్సను పూర్తి చేసినా డాక్టర్లను,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ గార్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

# చారిత్రాత్మక సమావేశం.. శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసి ఎస్సీ కుల వర్గీకరణ అంశాన్ని ప్రధానంగా తీసుకొని క్యాబినెట్లో ఆమోదం తెలపడం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనమన్నారు.తదనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా కొన్ని అభ్యంతరాలు,అనుమానాలు వ్యక్తమైనప్పటికీ ప్రధాన ఘట్టంగా వర్గీకరణను అమలుపరచి ఆమోదించడం చరిత్ర లాంటి సమస్యకు పరిష్కారం మార్గం చూపారన్నారు.మంగళవారం జరిగిన సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణతో ఉపకులాల పెద్దలు సీఎం రేవంత్ రెడ్డికి రెండు పేజీల సారాంశంతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడంతోపాటు వర్గీకరణ ఏబీసీలో జరిగిన చిన్న చిన్న పొరపాటులను సవరించుట కొరకు ప్రధాన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారన్నారు. మందకృష్ణ మాదిగ వివరిస్తున్న ప్రతి అంశాన్ని లిఖితపూర్వకంగా రాసుకున్న సీఎం రేవంత్ రెడ్డి అన్ని అంశాలను క్యాబినెట్ తో పాటు సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని మందకృష్ణకు సూచించినట్లు తెలిపారు. అంశాల ప్రాతిపదికన అన్ని సమస్యలను శాంతియుత మార్గంలో పరిష్కరించుకునేందుకు తెలంగాణ సమాజానికి సందేశభాత్మకమైన విలువలతో కూడిన సమావేశ ఫలితాన్ని అంకితం చేసే విధంగా దానివల్ల తెలంగాణ సమాజం ప్రభావితమయ్యేటట్లు సమావేశం నిర్వహించబడడం అత్యంత అద్భుతం అన్నారు.రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో నేటి వరకు సవరించబడని అంశాలు ఎన్నో ఉంటుండగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు సమయం ఆసన్నమైతున్న వేళ అన్ని వర్గాల పకులాలకు సమన్యాయం జరిగించబడే విధంగా సీఎం చొరవ చూపాలని మందకృష్ణ మాదిగ కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎలాంటి భేశేజాలకు పోకుండా తెలంగాణ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందిస్తామని సోదర భావంతో అభివృద్ధిలో కలిసి పనిచేస్తామని పద్మశ్రీ మందకృష్ణ సీఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు తెల్పడంలో ఎంతో గౌరవం,గర్వం సమాజం పట్ల అంకితభావం కలవన్నారు. త్వరలో చట్టబద్ధతకు రూపకల్పన జరుగుతుండగా చిన్న చిన్న పొరపాటులను సవరించి అన్ని వర్గాల ఉపకులాలను ఆదుకొని సమన్యాయం చేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలని ఆ విధమైన ప్రక్రియలో మేధావి వర్గానికి చెందిన ప్రముఖులు,కాంగ్రెస్ నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. వర్గీకరణ పట్ల ఎస్సీ జాతీయలు అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎస్సీ లోని అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం పడుతున్న తాపత్రయాన్ని సీఎం రేవంత్ రెడ్డి రూపంలో విజయం దక్కించుకున్నందుకు ప్రభుత్వానికి రుణపడి ఉండాలన్నారు.

**సమావేశంలోని ప్రధాన అంశాలు..**

**సీఎం రేవంత్ రెడ్డితో ముగిసిన మందకృష్ణ మాదిగ భేటీ.**

**ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ను అభినందించిన మందకృష్ణ మాదిగ.**

**ఒక కమిట్ మెంట్ తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా అండగా ఉంటానన్న మందకృష్ణ మాదిగ.**

**ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను సీఎంకు వివరించిన మందకృష్ణ మాదిగ.**

**రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా,మాదిగ,మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.**

**అసెంబ్లీలో చర్చించి,కేబినెట్ సబ్ కమిటీ వేసి,న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని,కేబినెట్ లో చర్చించి, అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని వివరించిన సీఎం.**

**దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి.**

**వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని గుర్తు చేసిన ప్రతినిధులు.**

**సమస్యలు,అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించిన సీఎం.**

సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలన్నిటిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుదీర్ఘంగా సమావేశంలోని అంశాలను శాస్త్రీయ కోణంలో పరిష్కరించే విధంగా ప్రభుత్వ పెద్దలు,సబ్ కమిటీ సభ్యులు, కమిషన్ పెద్దలు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు,ఐక్యంగా మరొకసారి పున:పరిశీలనలో భాగంగా సమావేశపు అంశాలకు అనుగుణమైనటువంటి పరిష్కార మార్గాలను వెతికి న్యాయపరమైన చిక్కులు రాకుండా సవరించుకునే విధంగా ముందుకు సాగుతుందని దాని పూర్తి ప్రభావం భారతదేశంలో ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అత్యంత శక్తివంతంగా అత్యంత సామర్థ్యవంతంగా అత్యంత న్యాయబద్ధంగా అత్యంత సంపూర్ణ కోణంలో ఎస్సీ వర్గాలతో పాటు ఎస్సీ ఉపకుల వర్గాలకు సమానంగా న్యాయంచేసామని భావించేటట్లుగా చిన్న చిన్న లోపాల అంశాలను సవరించుకొని చట్టబద్ధతను ఏర్పరచి చరిత్ర తిరగరాయాలని కాంగ్రెస్ ప్రభుత్వం వేగవంతంగా ప్రణాళికలు సిద్ధపరుస్తుండడం తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన అంశాన్ని యుద్ధ ప్రాతిపాదికన తీసుకొని అట్టి సమస్య జటిలం కాకుండా చర్యలు చేపట్టడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలులో సంపూర్ణంగా విజయం సాధించబోతుందని ఆశించాలి.

## రక్షణరంగంలో స్వావలంబనతో పాటు..ఎగుమతులు

**ఆత్మనిర్భర భారత్‌తో సవాళ్లను అధిగమిస్తున్న రక్షణశాఖ**

బెంగళూరు,ఫిబ్రవరి11(జై భీమ్ డెస్క్):

కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేందుకు కట్టుబడి ఉంది. ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

హైదరాబాద్,ఫిబ్రవరి11(జై భీమ్ డెస్క్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

**మణిపూర్ ఘటనలపై మండిపడ్డ జైరామ్ రమేశ్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(జై భీమ్ డెస్క్):

మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది. అయితే 12వ శాసనసభ 7వ సెషన్ జరగదని గవర్నర్ ప్రకటించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సోమవారం ఉదయం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. కానీ కొన్ని గంటల ముందు ఆదివారం రాత్రి సిఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. కొత్త సిఎం ఎవరో బిజెపికి తెలియదు.

# అణగారిన వర్గాల ఆశయం నెరవేరబోతుంది





హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా,మాదిగ,మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ,మాదిగ ఉపకులాల ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను చట్టబద్ధంగా ముందుకు తీసుకువెళ్లామని,అందులో భాగంగానే తొలుత అసెంబ్లీలో చర్చించి,క్యాబినెట్ సబ్ కమిటీని నియమించడంతో పాటు న్యాయ కమిషన్ ఏర్పాటు చేశామని వివరించారు.సాధ్యమైనంత తొందరగా సదరు నివేదికలను తెప్పించి,కమిషన్ సిఫార్సులను కేబినెట్ లో,ఆతర్వాత అసెంబ్లీలో ఆమోదించామని సీఎం గుర్తుచేశారు.ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని మంద కృష్ణ ఈ సందర్భంగా అభినందించారు. వర్గీకరణ ప్రక్రియను ఒక నిబద్ధతతో చేపట్టిన ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక సోదరుడిగా అండగా ఉంటానని మందకృష్ణ తెలిపారు. కాగా, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు,మాదిగ ఉపకులాల ప్రతినిధులు ఈ కార్యక్రమం, గోవిందు నరేష్ మాదిగ,చిలుమూరి శ్రీనివాస్ మాదిగ, బోర్లకుంట వెంకటేష్ మాజీ ఎంపీ,డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్,తెలంగాణ విట్టల్ డాక్టర్ బరిగెల శివ జై భీమ్ టీవీ చైర్మన్,ప్రొఫెసర్ జాడి ముసలయ్య,దుర్గం రాజేష్, దీపక్ కుమార్,నారాయణ దుర్గం గొల్ల రాజమల్లు,కామర ప్రకాష్ రాజేష్,జహంగీర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్‌తో సమావేశం సత్ఫలితాలను ఇస్తుంది**

**ప్రభుత్వ జవాబుదారీతనం ప్రముఖ సమావేశంతో నిర్ధారించబడింది**

**న్యాయచిక్కులకు తావివ్వకుండా**

**సమస్యను పరిష్కరించుకుందాం**

**తెలంగాణ అభివృద్ధిలో మందకృష్ణ లాంటి ఉద్యమకారుని తోడ్పాటు అవసరం**

**ఎస్సీ ఉపకులాలు ముఖ్యనేతలతో సీఎం రేవంత్ రెడ్డి**

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విపత్తుల సమయంలో ఆపదమిత్ర వాలంటీర్లు ఉత్తమసేవలను అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు అత్యుత్తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు 12 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యలలో పాల్గొనాలని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాల నుండి కాపాడటంలో ఆపద మిత్ర వాలంటీర్లు సేవలందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించవచ్చనే మెలకువలను ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. హన్మకొండ జిల్లా ఫైర్ అధికారి కొండం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మేము చెప్పే మెళుకువలు నేర్చుకొని ఆపద కాల సమయంలో వారిని రక్షించు కోవడానికి, పక్కవారిని కూడా రక్షించుకోవడానికి, పనికి వస్తాయని అంతేకాకుండా సమాజ సేవ చేసిన వారమవుతావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫైర్ అధికారి కె వెంకట సతీష్ కుమార్, హాసన్ పర్తి తహసిల్దార్ ప్రసాద్, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణలో కలెక్టర్ రైతులతో చర్చ



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆర్ అండ్ బి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణకై గుంటూరు పల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ కి ఎయిర్ పోర్ట్ రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ కూడా ఒక స్థానం కలిగి ఉంటుందని, ఇందుకు ప్రతి ఒక్క రైతు సహకరించాలి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ సర్వేకు సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించుటకు రైతులు సహకరించాలన్నారు. అలాగే రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీకి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయవిద్యాలయం ఏర్పాటుకు జనగామకు అన్ని అర్హతలు

**గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు నవోదయ విద్యాలయం ఎంతో అవసరం**
**కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ని కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య**
**జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఢిల్లీలో నేడు కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండేతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కెటించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు జరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైల్ మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్థన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన దారుర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ వికారాబాద్ జిల్లా దారుర్ ఎస్సై వేణుగోపాల్ గౌడ్. గతంలో తాండూర్ పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ గౌడ్. దారుర్ మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన ఓ కేసు నుండి తప్పించేందుకు 70 వేల రూపాయలు డిమాండ్ చేసిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ నేడు సాయంత్రం 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో చిక్కిన ఎస్సై వేణుగోపాల్ గౌడ్. అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ ఉద్యోగస్తులను విధులు నుంచి తొలగిస్తారా పీకేస్తారా వేచి చూద్దాం.



# కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**
**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.



**నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి నరేందర్ రెడ్డి**

పట్టభద్రుల సమస్యల పరిష్కారంతో పాటు.. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నేహ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గైడ్స్ పంపిణీ

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లాపూర్ విద్యార్థులకు స్నేహ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నేదునూరి సాంబయ్య, సలహాదారులు మురళీధర్, మధుసూదన్ రెడ్డి, కుమారస్వామి, సంఘ సభ్యులు చేరాలు,రాజయ్య, దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధతో విద్యా విషయాలపై దృష్టి సారించి పదవ తరగతిలో ఉన్నత మార్కులతో విజయం సాధించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సంఘ సలహాదారులు మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లు జోలికి పోకుండా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ వైపుగా కృషి చేసి గ్రామానికి పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలని అభిలాషించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లా సంపత్ మాట్లాడుతూ స్నేహ ఉద్యోగుల సంఘ సేవలు ఎల్లవేళలా ఉండాలని పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న సేవలు గ్రామ విద్య అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు.



# అవగాహనతో కూడిన జాగ్రత్తతో వ్యాధుల నివారణ

**కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




అవగాహన, ముందు జాగ్రత్తతో వ్యాదుల నివారణ సాధ్యమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం అద్వర్యం, ఎన్ఎస్ఎస్ సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన లో జిల్లా స్థాయి ఎచ్ఐవి, ఎస్.టి.ఐ అవగాహనా కార్యక్రమం రెడ్ రిబ్బన్ క్లబ్ ను ప్రారంభిస్తూ, వాలంటీర్ లను ఉద్దేశించి ప్రసంగించారు, మానవ మనుగడ ప్రశ్నార్ధకంగా మారవద్దు అన్నారు, మానవ జీవితానికి ఒక సార్ధకత ఉండాలి, ప్రజలలో అవగాహనా కల్పించటం జాతీయ సేవా పథకం వాలంటీర్ ల సేవలు అబినందనియం అన్నారు, అవగాహనతో ఎంతటి సమస్యనైన దూరం చేయవచ్చు అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు వద్దు, మాదక ద్రవ్యాలు, ఆల్కహాల్ కు దూరంగా, జీవిత లక్ష్యానికి దెగ్గరగా ఉండాలి, తల్లితండ్రుల కలలు నేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్, జిల్లా ప్రాజెక్ట్ మానేజర్ స్వప్న మధురి, పి. భవానితో పాటు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ లు, వాలంటీర్ లు పాల్గొన్నారు.

# ఇంటర్ నెట్ జాగ్రత్తగా వాడితే సైబర్ నేరాలకు తప్పించుకోవచ్చు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా, భద్రంగా ఉపయోగించు కోవడం ద్వారా సైబర్ ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా సమాచార అధికారి (డిఐఓ) సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (ఐడిఓసి) వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) వారి ఆధ్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం (సేఫర్ ఇంటర్‌నెట్ డే) సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బందికి సురక్షితమైన ఇంటర్‌నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలకు సంబంధించిన ఇంటర్‌నెట్ సేవలపై సందేహములను నివృత్తి చేశారు. సైబర్ భద్రత పై అవగాహన, బలమైన పాస్‌వర్డ్ వినియోగం, ద్విపాత్రిక ధృవీకరణ (2ఎఫ్ఏ) సురక్షిత వెబ్ బ్రౌజింగ్, సైబర్ నేరాల నివేదిక విధానాల గురించి, ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకునే మార్గాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం నివారణ, వ్యక్తిగత డేటా రక్షణ, సమాజంలో సైబర్ మోసాలు, హ్యాకింగ్, ఫిషింగ్, తదితర అంశాలపై (డిఐఓ) సుధీర్ వివరించారు. అదేవిధంగా మాల్వేర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో సురక్షిత డిజిటల్ ప్రవర్తన అలవర్చుకోవడం అత్యవసరమని నిపుణులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి గౌరీశంకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అనంత రామకృష్ణ, ఈడిస్ట్రిక్ -జిల్లా మేనేజర్ (ఈడిఎమ్) శ్రీదర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోటి పరిక్షల నైపధ్యంలో ఎంబిఎ,ఎంసిఎ,పిజి పరీక్షల వాయిదా

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బ్యాంకులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఇతర పోటి పరిక్షల నైపధ్యంలో ఫిబ్రవరి 17 నుంచి జరుగవలసిన ఎంబిఎ,ఎంసిఎ మొదటి సెమిస్టర్, అదే విధంగా ఫిబ్రవరి 20 నుంచి జరుగవలసిన పి.జి. (నాన్ ప్రొఫెషనల్) మొదటి సెమిస్టర్ పరిక్షలు వాయిదా వేస్తునట్టు, తిరిగి ఈ పరిక్షలు మార్చి మొదటి వారంలో నిర్వహిస్తునట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ బి.ఎస్. ఎల్. సౌజన్య, డాక్టర్ అసిం ఇక్బాల్ ఒక సంయక్త ఒక ప్రకటనలో తెలిపారు.

# సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య సురేష్ లాల్

**శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం నూతన సంచాలకులుగా నియమితులైన అర్ధశాస్త్ర విభాగం ఆచార్యులు బి సురేష్ లాల్ బాధ్యతలు చేపట్టారు. మంగళవారం దూర విద్యా కేంద్రంలోని సంచాలకుల ఛాంబర్లో పూర్వ సంచాలకులు, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం నుండి సురేష్ లాల్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సురేష్ లాల్ కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులుగా, అర్ధశాస్త్ర విభాగానికి విభాగధిపతిగా కొనసాగుతున్నారు. గతంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గా, క్రీడామండలి కార్యదర్శిగా, విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ గా తదితర పదవులను సమర్ధవంతంగా నిర్వర్తించారు. బాధ్యతలు చేపట్టిన సురేష్ లాల్ ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కేయూ దూరవిద్య నూతన సంచాలకులుగా ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ నియామకం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రం నూతన సంచాలకులుగా ప్రొఫెసర్ పి సురేష్ లాల్ మంగళవారం ప్రొఫెసర్ రామచంద్రం నుండి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం పలు పరిపాలన అధికారులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఉద్యోగులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దూరవిద్య కేంద్రంలోని ఉద్యోగులు సంచాలకులు సురేష్ లాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం నాయకులు, దూర విద్యా కేంద్రం బోధన బోధనేతర ఉద్యోగులు, ఉద్యోగ సంఘం నాయకులు ప్రొఫెసర్ సురేష్ లాల్ ను కలిసి పూలమాలతో సత్కరించారు.

# పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ.ఎస్ఐగా విధులు ఎస్ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు బంగం కలిగించే రీతిలో వ్యహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వామ్మొ బాబోయ్ మాకొద్దు ఈ మల్లారెడ్డి

**సమస్యల సృష్టికర్త ఓఎస్డీగా నియామకం**
**ఇచ్చారా తనే తీసుకున్నాడా ఏం పొంతనలేదు**
**రెండు గేట్ల మధ్య ఓఎస్డి పోస్టు వినడానికి విడ్డూరంగావుంది**
**సమస్యల పరిష్కారంలో రాక్షసత్వం ప్రదర్శించిన ఆచార్యుడుగా పేరుంది**
**సాఫీగా సాగుతున్న పాలనకు కలికుతురాయి ఆచార్య మల్లారెడ్డి**
**అధికార పదవుల నియామకంలో ఆదర్శంగా నిలిచిన వీసి, రిజిస్ట్రార్**
**విద్యార్థుల వ్యతిరేకిని తొలగించమంటే విద్యార్థులను తొక్కేస్తామనడం సరైనది కాదు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని ఓఎస్డి పోస్టును తొలగించాలని పరిపాలన భవనం ముందు మల్లారెడ్డి ఫోటోలు దహనం చేయడం జరిగింది.మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం ముందు అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఓఎస్డి పోస్టును తొలగించాలి. అని మల్లారెడ్డి ఫోటోలు చూపిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం మల్లారెడ్డి ఫోటోలను దహనం చేయడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీలో ఎప్పుడూ లేని విధంగా ఓఎస్డి పోస్టును క్రియేట్ చేసి మల్లారెడ్డికి బాధ్యతలు అప్పగించడం సిగ్గుచేటు గత సంవత్సరం రిజిస్ట్రార్ పదవి ఉన్న సమయంలో విద్యార్థులకు అధికగా పరీక్ష ఫీజులు పెంచినా ఇబ్బందులకు గురిచేసిన మల్లారెడ్డికి ఓఎస్డి పోస్ట్ ను అప్పగించడం విడ్డూరాకరం అదేవిధంగా ఎన్నో భూకబ్జాల పేరిట అనేక పత్రికల్లో చర్చనీయాంశంగా మారిన మల్లారెడ్డికి ఇచ్చిన పోస్ట్ ను వెంటనే తొలగించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థి సంఘాల స్పందన..**

ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ గా కొనసాగుతున్న సమయంలోనే ఏఆర్ సహాయంతో ఓఎస్డి పోస్టును స్వతహాగా క్రియేట్ చేసుకుని ఎవరికీ తెలియకుండా తనకు తానే నియమించుకొని రిజిస్ట్రార్ పదవి బాధ్యతలను అప్పగించకుండా మొండి వైఖరి ప్రదర్శించి ఓఎస్డి పదవి ఇస్తేనే రిజిస్ట్రార్ పదవిని అప్పగిస్తానంటూ పంచాయతీకి దిగడంతో అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ లాల్ కంట్రోలర్ ఆచార్య కట్ట రాజేందర్ రిజిస్ట్రార్ చాంబర్కు చేరుకొని మల్లారెడ్డితో చర్చించి సమస్యను బయటకు పొక్కకుండా సద్దుమణిగించారని తెలిపారు. అసలు ఓఎస్డి పదం అనేది విశ్వవిద్యాలయానికి సంబంధమే లేనిదిగా విద్యార్థులు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సువిశాలమైన కళాశాల అయినందువల్ల స్వతహాగా ఓఎస్డీ పోస్టును నిర్మించుకొని పని బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. కానీ దానికి పూర్తి విన్నంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో పని పాట లేని ఖాళీ పోస్టును నిర్మించి అధికారిగా పేద విద్యార్థులపై విశ్వవిద్యాలయంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే విధంగా ఆచార్య మల్లారెడ్డిని పరిపాలన భవనానికి అతికించి కూర్చోబెట్టడం వీసీ రిజిస్ట్రార్లకు తగునా అంటూ విద్యార్థులు పలు రకాల విమర్శలు చేస్తూ అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఆచార్య మల్లారెడ్డి పరిపాలనలో కొనసాగించిన అధికార పదవులపై సిఐడి విచారణ జరిపించి శాశ్వతంగా ఉద్యోగంలోకెళ్లి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పోరాటాలు చేస్తూ విశ్వవిద్యాలయాన్ని రక్షించాలని పాటుపడుతుంటే అధికారులు ఆచార్య మల్లారెడ్డికి అత్యున్నత పదవులను అప్పనంగా ఇస్తూ యావత్ యూనివర్సిటీ సమాజాన్ని అవమానపరచడం సరైనది కాదన్నారు.ఓఎస్డీ పోస్టును తొలగించకపోతే అధికారులపై తిరుగుబాటు చేయక తప్పదన్నారు.ఓఎస్డీ పోస్ట్ కార్యాచరణ, కార్యరూపణ, జరిగించాల్సిన పనులు పోస్ట్ కు సంబంధించిన ఆధారాలను, అనుమతులను ఆచార్య మల్లారెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేయించి వివరాలను విశ్వవిద్యాలయ సమాజంతో పాటు తెలంగాణ సమాజానికి తెలియపరచాలన్నారు. చక్కగా నడుస్తున్న పరిపాలనలో అడ్డంకులు సృష్టించే మల్లారెడ్డిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదంటూ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. త్వరలో ఆచార్య మల్లారెడ్డి పై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. ధర్నాలు నిర్వహిస్తున్న విద్యార్థుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఆచార్య మల్లారెడ్డి ఆగడాలను వీసీ రిజిస్ట్రార్లు కట్టడి చేయాలన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# ఆర్‌బిఐ బంగారు నిల్వలను ఎందుకు పెంచుతోంది?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. 2025లో ఇప్పటివరకు బంగారం ధర 10 శాతానికి పైగా పెరిగింది. సోమవారం బంగారం ధరలు 1.5 శాతానికి పైగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించిన తర్వాత ప్రపంచ వాణిజ్య యుద్ధం భయం కారణంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఆదివారం ట్రంప్ అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకం విధించే ప్రణాళికలను ప్రకటించారు. ఇతర దేశాలు విధించిన రేట్లకు సరిపోయే పరస్పర సుంకాలను ఈ వారం ప్రకటిస్తానని, వాటిని వెంటనే అమలు చేస్తానని కూడా ఆయన చెప్పారు. ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాల సమయంలో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ మాట్లాడుతూ, భారతదేశం బంగారం వైపు మొగ్గు చూపడం అమెరికా డాలర్ నుండి దూరమవుతున్నదానికి సంకేతమా అని అడిగారు. అయితే, ఆర్‌బిఐ వద్ద ఉన్న బంగారు నిల్వలతో సహా భారతదేశంలో పెరుగుతున్న బంగారు నిల్వలు ఏ అంతర్జాతీయ కరెన్సీని భర్తీ చేయడానికి ఉద్దేశించింది కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.ూాచీ× నివేదిక ప్రకారం.. ఆర్బీఐ బంగారం కొనుగోళ్లకు సంబంధించి, బ్యాలెన్స్ రిజర్వ్ పోర్ట్‌ఫోలియోను నిర్వహించడానికి సెంట్రల్ బ్యాంక్ బంగారాన్ని సేకరిస్తోందని సీతారామన్ ధృవీకరించారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ ప్రధాన భాగంగా ఉన్నప్పటికీ, ఆర్‌బిఐ ఇతర కరెన్సీలు, బంగారంలో కూడా నిల్వలను కలిగి ఉంది. ఈ చర్య డాలర్ నుండి వైదొలగాలని లేదా ప్రత్యామ్నాయ అంతర్జాతీయ పరిష్కార విధానాలపై దృష్టి పెట్టాలని సూచించే బదులు నిల్వలను ఉంచాలనే ఉద్దేశం భారతదేశం వ్యూహంలో భాగమని చెప్పారు. డీ-డాలరైజేషన్ గురించి ప్రపంచవ్యాప్త చర్చలు ఊపందుకున్న సమయంలో కొన్ని దేశాలు వాణిజ్యం, నిల్వలకు ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే, భారతదేశంలో బంగారు నిల్వలు పెరగడం అటువంటి మార్పుకు సూచన కాదని సీతారామన్ స్పష్టం చేశారు.

## ఎలక్ట్రిక్ వాహనాలు

### అత్యధికంగా అమ్ముడయ్యే రాష్ట్రాలు




దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పట్ల క్రేజ్ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో %జుఎ%లను కొనుగోలు చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. అవి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా పనిచేశాయి. ఈ అద్భుతమైన పనితీరు వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి జనాభా పరిమాణం, సబ్సిడీ వంటి విధానాలు. అందుకే ఎలక్ట్రిక్ టూ-వీలర్లు, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల పరంగా టాప్ 10 రాష్ట్రాలు ఏవో తెలుసుకుందాం.. 2024 సంవత్సరంలో 2,10,174 యూనిట్ల అమ్మకాలతో మహారాష్ట్ర ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో అగ్రస్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం 691,340 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలలో ఇది దాదాపు 30 శాతం. మహారాష్ట్ర దేశ ఆర్థిక రాజధానిగా ప్రసిద్ధి చెందింది. ఆటో కంపెనీలకు కూడా ప్రధాన కేంద్రంగా ఉంది. అనేక తయారీ యూనిట్లు పూణే, ఔరంగాబాద్‌లలో ఉన్నాయి. ప్రసిద్ధ ఎలక్ట్రిక్ స్కూటర్ బజాజ్ చేతక్ కూడా పూణేలో తయారు అవుతోంది. ఈ జాబితాలో కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. 2024 సంవత్సరంలో 1,55,454 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కర్ణాటక దేశంలోని ఆటో తయారీ కేంద్రాలలో ఒకటి. ద్విచక్ర వాహన విభాగంలో ఒక పెద్ద పేరు ఏథర్ ఎనర్జీ, దీని ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. 2024 సంవత్సరంలో 1,14,762 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. తమిళనాడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలలో మూడవ స్థానంలో ఉంది.

## మరో ఐదు రాష్ట్రాలకు అటల్ జల్ పథకం విస్తరణ!


నీటి ఎద్దడిని, భూగర్భ జలాలు తరిగిపోతున్న సమస్యను ఎదుర్కొంటున్న మరో ఐదు రాష్ట్రాలకు అటల్ భూజల్ యోజనను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇలా ఈ పథకాన్ని విస్తరించే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, పంజాబ్ ఉన్నాయి. దీనికి సంబంధించిన ఓ రిపోర్టును సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు.జలశక్తి మంత్రిత్వ శఋూఖ పరిధిలోని జల వనరులు, నదీ అభివృద్ధి, గంగానది పునుజ్జీవన శాఖ, ఐదు అదనపు రాష్ట్రాల్లో అమలు చేయడానికి రూ. 8200 కోట్ల వ్యయంతో అటల్ భూజల్ యోజన విస్తరణకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి 'సూత్రప్రాయంగా' ఆమోదం లభించిందని జలవనరులపై స్టాంటింగ్ కమిటీకి తెలియజేసింది. ఈ పథకాన్ని కేంద్ర ప్రాయోజిత పథకం(సిఎస్ఎస్)గా పునర్నిర్మించవచ్చనే షరతుతో తెలియజేసింది. అటల్ భూజల్ యోజనను కేంద్ర రంగ పథకంగా మార్చడానికి ఐదు రాష్ట్రాలు అనుమతి ఇవ్వాలని గత ఏడాది ఆగస్టులో కోరినట్లు బిజెపి ఎంపి రాజీవ్ ప్రతాప్ రూడీ అధ్యక్షతన జరిగిన ప్యానెల్‌కు ఆ శాఖ తెలిపింది. అంతేకాక పంజాబ్ ఇప్పటికే తన ఆమోదం తెలిపిందని, ఇతర రాష్ట్రాల స్పందనల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. అటల్ భూజల్ యోజన 2020 ఏప్రిల్ నుంచే పనిచేస్తోంది. ఇప్పటికే హర్యానా, గుజరాత్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్‌లో కవర్ చేస్తోంది. ఈ పథకం ఐదేళ్ల వరకు పనిచేస్తుంది. ఈ పథకం ప్రధాన లక్షం భూగర్భ జలాలను వివిధ పద్ధతుల ద్వారా మెరుగుపరచడం, పరిరక్షించడం.

## రికార్డ్ స్థాయిలో బంగారం ధరలు

భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై కొత్తగా 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్లలో బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీని కారణంగా దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం బంగారం ధరలు 10 గ్రాములకు రూ.2 వేల వరకు పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి రూ.88,500కి చేరుకున్నాయి. అయితే ప్రస్తుతం అంటే మంగళవారం అదే పెరిగిన ధరలో కొంత తగ్గి 87,070 వద్ద ఉంది. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 6 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే రూ.99,400 వద్ద ఉంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, క్రితం రోజు అంటే సోమవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.88,500కి చేరుకుంది. గత ట్రేడింగ్ సెషన్‌లో అంటే ఆదివారం ఇది రూ.86,070గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,960 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.87,220 వద్ద ఉంది.ముంబైలో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.79,810 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,070 వద్ద కొనసాగుతోంది.




## బాబా రాందేవ్ కంపెనీ పతంజలి రికార్డు బద్దలు..




పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు. బాబా రాందేవ్ కు చెందిన %ఖీవీజ+% కంపెనీ పతంజలి ఫుడ్స్, రోజువారీ వినియోగ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఆదాయ రికార్డును బద్దలు కొట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ నికర లాభం 71.29 శాతం పెరిగి రూ.370.93 కోట్లకు చేరుకుంది. ఈ సమాచారాన్ని కంపెనీ సోమవారం స్టాక్ మార్కెట్‌కు అందించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.216.54 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.9,103.13 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది రూ.7,910.70 కోట్లుగా ఉంది. ఈ కాలంలో కంపెనీ వ్యయం రూ.8,652.53 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.7,651.51 కోట్లుగా ఉంది. పతంజలి ఫుడ్ లిమిటెడ్ ప్రకారం.. దాని అతిపెద్ద ఆదాయ వనరు కుకింగ్ ఆయిల్. ఆయిల్ ద్వారా అతని ఆదాయంలో భారీ పెరుగుదల ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయంలో రూ.6,717 కోట్లు వంట నూనెల విభాగం నుండే వచ్చాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ సంఖ్య రూ. 5,483 కోట్లు కాగా, ఈసారి ఈ ఆదాయం 23 శాతం పెరిగింది. కంపెనీ ఖర్చు గురించి చెప్పాలంటే, పతంజలి ఫుడ్స్ తన మార్కెటింగ్ వ్యూహాన్ని మార్చుకుంది. అలాగే కస్టమర్లలో నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మార్కెటింగ్‌పై చాలా డబ్బు ఖర్చు చేసింది. బాబా రామ్‌దేవ్ కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో ప్రకటనలు, అమ్మకాల ప్రమోషన్ కోసం తన మొత్తం ఖర్చులలో 2.5 శాతం ఖర్చు చేసింది. గత 10 త్రైమాసికాల్లో ఖర్చు చేసిన అత్యధిక మొత్తం ఇది. కంపెనీ బ్రాండ్ ప్రమోషన్ల కోసం స్టార్ల విషయానికొస్తే.. ప్రస్తుతం పతంజలి తన ప్రమోషన్‌ను శిల్పా శెట్టి, షాహిద్ కపూర్, ఎంఎస్ ధోని, భోజ్‌పురి నటుడు ఖేసరి లాల్ ద్వారా చేస్తున్నారు. పతంజలి ఫుడ్స్ తనకు లాభాలను ఆర్జించడమే కాకుండా గతంలో తన పెట్టుబడిదారులకు బంపర్ లాభాలను అందించింది. పతంజలి ఫుడ్స్ పెట్టుబడిదారులకు 19 శాతం రాబడిని అందించగా, 5 సంవత్సరాలలో కంపెనీ 78 శాతం బంపర్ రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం ఆ కంపెనీ షేర్లు రూ.1,854 వద్ద ఉన్నాయి.

## మరో రంగంలోకి ప్రవేశించిన ముఖేష్ అంబానీ..



ముఖేష్ అంబానీ.. ప్రపంచంలోనే అత్యంత ధనికుల జాబితాలో ఉన్నారు. అంబానీ వ్యాపారం రంగంలో దూసుకుపోతున్నారు. ఇప్పుడు మరో సరికొత్త రంగంలోకి అడుగు పెట్టారు. ఓ కంపెనీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డ్రింగ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ. రిటైల్, టెలికాం రంగాలలో సంచలనం సృష్టించిన తర్వాత ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ ఇప్పుడు స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సోమవారం 'స్పిన్నర్' అనే స్పోర్ట్స్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఆ కంపెనీ ఈ పానీయాన్ని దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో కలిసి తయారు చేసింది. ఈ పానీయం గురించి ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ దాని ధరను కేవలం రూ.10గా నిర్ణయించింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ రాబోయే 3 సంవత్సరాలలో %వి%1 బిలియన్ స్పోర్ట్స్ పానీయాల మార్కెట్‌ను సృష్టించడంలో సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. స్పిన్నర్ పానీయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, దాని అమ్మకాలను పెంచడానికి కంపెనీ లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ వంటి ఐపిఎల్ జట్లతో కూడా భాగస్వామ్యం కుదుర్చుకుంది. రిలయన్స్ స్పిన్నర్‌ను 3 రుచులలో విడుదల చేసింది. ఈ స్పోర్ట్స్ డ్రింక్ నిమ్మ, నారింజ, నైట్రో బ్లూ రంగులలో లభిస్తుంది. ఈ లాంచ్ సందర్భంగా శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ, దీని పట్ల నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక క్రీడాకారుడిగా, స్పోర్ట్స్ డ్రింక్స్ అవసరాన్ని నేను అర్థం చేసుకున్నాను. అలాగే స్పిన్నర్ ప్రతి భారతీయుడు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు. రిలయన్స్ స్పోర్ట్స్ డ్రింక్స్ తయారు చేయడానికి ముత్తయ్య మురళీధరన్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మురళీధరన్ కు చెందిన ముత్తయ్య బెవరేజెస్ కంపెనీ క్రీడా పానీయాలను తయారు చేస్తుంది. ఇప్పుడు ఈ భాగస్వామ్యం తర్వాత, స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్‌ను మైసూర్‌లోని మురళీధరన్ కంపెనీ ప్లాంట్‌లో కూడా తయారు చేస్తారు. స్పిన్నర్ ప్రారంభించిన తర్వాత, ఆ కంపెనీ స్పోర్ట్స్ డ్రింక్ మార్కెట్‌లో కోకా-కోలా, పెప్సికో వంటి కంపెనీలతో పోటీ పడుతుందని భావిస్తున్నారు. కోకా-కోలా కంపెనీ ఈ రంగంలోకి 3 సంవత్సరాల క్రితం ప్రవేశించింది. పెప్సికో దాని 500%ఎశ్రీ% బాటిల్ ధర రూ. 50 ఉంటే రిలయన్స్ స్పిన్నర్‌ను రూ. 10 కి ప్రారంభించింది.

# టీమిండియా స్టార్లకు డేంజర్..

టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్లానింగ్, వ్యూహాలు ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అతడు తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. టెస్టుల్లో వరుస వైఫల్యాలతో తీవ్ర విమర్శలపాలైన టీమిండియా.. తనకు అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో దుమ్మురేపుతోంది. ఇంగ్లండ్‌తో తొలుత జరిగిన టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న మెన్ ఇన్ బ్లూ.. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను పట్టేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గర నుంచి పలువురు బ్యాటర్లు, బౌలర్లు తిరిగి ఫామ్‌ను అందుకోవడంతో మనకు ఢోకా లేదని, చాంపియన్స్ ట్రోఫీ కూడా మనదేనని అభిమానులు అంటున్నారు. అయితే భారత జట్టులో జరుగుతున్న పలు విషయాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. శ్రేయస్ అయ్యర్, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్.. ఈ ముగ్గురూ గత కొన్నేళ్లుగా భారత వన్డే జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఒకర్ని మించి ఒకరు పెర్ఫార్మ్ చేస్తున్నారు. గిల్ ఓపెనర్‌గా, అయ్యర్ ఫోర్త్ డౌన్‌లో, రాహుల్ 5వ పొజిషన్‌లో ఆడుతూ వస్తున్నారు. ఆయా పొజిషన్లలో 50కి పైగా యావరేజ్‌తో హాఫ్ సెంచరీలు, సెంచరీలు బాదుతూ తమ స్థానాలను పదిలం చేసుకున్నారు. కానీ కోచ్ గంభీర్ వ్యవహార శైలితో వీళ్ల కెరీర్‌లే డేంజర్‌లో పడేలా ఉన్నాయి. ముఖ్యంగా రాహుల్‌తో గౌతీ వ్యవహరిస్తున్న తీరు అతడ్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ-2025కి మరో వారం రోజులు కూడా టైమ్ లేదు. ఈ తరుణంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ప్రయోగాల పేరిట తొలి మ్యాచ్‌లో గిల్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించారు. నంబర్ 4లో తిరుగులేని రికార్డు ఉన్న అయ్యర్‌ను అసలు ప్లేయింగ్ ఎలెవన్‌లోకే తీసుకోలేదు. విరాట్ కోహ్లీ మోకాలి గాయం తగ్గకపోవడంతో టీమ్‌లోకి తీసుకుంటున్నామని ముందు రోజు రాత్రి అయ్యర్‌కు సమాచారం ఇచ్చారు. ఇది స్వయంగా శ్రేయస్ బయటపెట్టాడు. అటు నంబర్ 5లో లెఫ్ట్-రైట్ కాంబినేషన్ పేరిట రాహుల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను ఆడిస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రాహుల్‌కు తగినంత బ్యాటింగ్ ప్రాక్టీస్, కాన్ఫిడెన్స్ అవసరం. అయినా అతడ్ని ఆఖర్లోనే ఆడిస్తున్నారు. హార్దిక్ పాండ్యాది కూడా ఇదే పరిస్థితి. అసలు బ్యాటింగ్ యూనిట్‌లో ఎవరి ప్లేస్ ఎక్కడో క్లారిటీ లేకపోవడం, ప్లేయింగ్ ఎలెవన్‌లో ఎవరెవరు ఉంటారనే స్పష్టత లేకపోవడంతో గంభీర్‌పై విమర్శలు వస్తున్నాయి. ఇవేం పిచ్చి పనులు అంటూ అతడి మీద సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. ఆటగాళ్లలో అభద్రతా భావం సృష్టించడం సరికాదని.. వాళ్లకు భరోసా ఇవ్వాలంటూ గంభీర్‌పై ఏకంగా వరల్డ్ కప్ హీరో జహీర్ ఖాన్ సీరియస్



అయ్యాడంటేనే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లేయర్లకు అండగా ఉండకపోతే టీమ్‌కే నష్టమని.. దీనికి భవిష్యత్తులో గౌతీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించాడు జహీర్. మరి.. గంభీర్ తన తప్పులను సరిదిద్దుకుంటాడేమో చూడాలి.

## దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం



కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 6 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. గడాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే తమ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. కేన్ విలియమ్సన్ విజృంభించి శతకాన్ని నమోదు చేయగా, కాన్వే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా దురదృష్టవశాత్తూ 97 పరుగుల వద్ద అవుటయ్యాడు. వీరిద్దరి అద్భుత ప్రదర్శన న్యూజిలాండ్ విజయంలో కీలకంగా మారింది. 305 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు విజయం సాధించాలంటే సీనియర్ బ్యాట్స్‌మెన్ నిలబెట్టుకోవాలి. అందులోనూ కెప్టెన్ విలియమ్సన్ కీలకంగా నిలిచాడు. 72 బంతుల్లోనే శతకం పూర్తి చేసిన విలియమ్సన్ చివరికి 113 బంతుల్లో 133 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ డెవాన్ కాన్వే కూడా 97 పరుగులతో జట్టుకు శక్తినిచ్చాడు. వీరిద్దరి రెండో వికెట్ భాగస్వామ్యమే న్యూజిలాండ్ విజయానికి బలమైన పునాది వేసింది. దక్షిణాఫ్రికా ముందు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే మాథ్యూ బ్రిట్జ్కే 150 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అతనికి వియాన్ ముల్డర్ 64 పరుగులతో సహకరించాడు. దక్షిణాఫ్రికా మంచి స్కోరు చేసినప్పటికీ, న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఆ జట్టు బౌలర్లను ధాటిగా ఎదుర్కొన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, విల్ ఓ'రూక్ తలో 2 వికెట్లు పడగొట్టారు. మైఖేల్ బ్రేస్‌వెల్ 1 వికెట్ తీసుకున్నాడు. అయితే, భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే అద్భుత ప్రదర్శన చూపారు. వారి భాగస్వామ్యం దక్షిణాఫ్రికాపై కివీస్‌కు ఘన విజయాన్ని అందించింది.

# మెరిసిన రహానె, సూర్య

హర్యానాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ పోరులో ముంబై రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. ముంబై ఇప్పటి వరకు 292 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు ఆయుష్ మాత్రే, ఆకాశ్ ఆనంద్ ఆశించిన స్థాయిలో బ్యాటింగ్ చేయలేక పోయారు. ఆయుష్ 5 ఫోర్లతో 31 పరుగులు చేయగా, ఆకాశ్ 10 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన సిద్దేశ్ లాడ్ (43) పరుగులు సాధించాడు. మరోవైపు కెప్టెన్ అజింక్య రహానె, స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన రహానె 10 ఫోర్లతో 88 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. ఇక చెలరేగి బ్యాటింగ్ చేసిన సూర్యకుమార్ 86 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. సోమవారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి శివమ్ దూబె 30 (బ్యాటింగ్) రహానెకు అండగా ఉన్నాడు. కాగా, హర్యానా తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేసింది. ముంబై మొదటి ఇన్నింగ్స్‌లో 315 పరుగులకు ఆలౌటైంది.



# వి'రాటు'దేలేనా?

టీమిండియా సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లి తన పేలవమైన ఫామ్‌ను ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తున్నాడు. ఆదివారం కటక్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో కోహ్లి సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఇటీవల ముగిసిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో కోహ్లి పేలవమైన ఫామ్‌తో నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. ఫామ్‌ను అందుకోవాలనే లక్షంతో రంజీ ట్రోఫీలో సయితం బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం దొరికినా కోహ్లి సద్వినియోగం చేసుకోలేక పోయాడు. మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా విఫలమయ్యాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లి ఐదు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో విరాట్ వైఫల్యం జట్టును కలవరానికి గురి చేస్తోంది.వరుస అవకాశాలు లభిస్తున్నా కోహ్లి మాత్రం తన బ్యాటింగ్‌ను ఏమాత్రం మెరుగుపరుచుకోలేక పోతున్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ తక్కువ స్కోరుకే వికెట్‌ను పారేసుకుంటున్నాడు. కోహ్లి బ్యాటింగ్ తీరు అభిమానులను కలవరానికి గురిచేస్తోంది. అతను ఇలాగే ఆడితే రానున్న రోజుల్లో టీమిండియాలో చోటు కాపాడుకోవడం కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఒకప్పుడూ పరుగుల యంత్రంగా పేరున్న కోహ్లి ఇటీవల కాలంలో కనీసం 25 పరుగుల మార్క్‌ను కూడా అందుకోలేక పోతున్నాడు. దీన్ని బట్టి అతని ఫామ్ ఏ స్థాయిలో సాగుతుందో ఊహించుకోవచ్చు. కివీస్, ఆస్ట్రేలియా సిరీస్‌లతో పాటు దేశవాళీ, ఇంగ్లండ సిరీస్‌లలో కోహ్లి వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. ఇది కోహ్లితో పాటు టీమ్‌ను ఆందోళన కలిగించే అంశమే. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన కోహ్లి కొంతకాలంగా తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమవుతున్నాడు. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో కోహ్లి ఫామ్‌ను అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోహ్లి



గాడిలో పడితే టీమిండియా బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విధ్వంసక శతకంతో ఫామ్‌ను అందుకున్నాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్య తదితరులు బాగానే బ్యాటింగ్‌ను చేస్తున్నారు. కెఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలు కూడా గాడిలో పడితే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి.

## చరిత్రకు అడుగు దూరం



రోహిత్ శర్మ బ్యాట్ గర్జిస్తే ఎలా ఉంటుందో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేతో మరోసారి రుజువైంది. ఇన్నాళ్లూ ఫామ్‌లో లేక తీవ్రంగా ఇబ్బంది పడిన హిట్‌మ్యాన్.. ఇంగ్లీష్ టీమ్ మీద చెలరేగి ఆడాడు. ఫోర్లు, సిక్సులతో వాళ్లను ఊచకోత కోశాడు. ఏకంగా 7 సిక్సులతో చెడుగుడు ఆడుకున్నాడు. స్టన్నింగ్ సెంచరీతో హిట్‌మ్యాన్ ఈజ్ బ్యాక్ అని సింహనాదం చేశాడు. ఆ మ్యాచ్‌తో ఎన్నో పాత రికార్డులకు అతడు పాతర వేశాడు. ఇప్పుడు మరో క్రేజీ రికార్డుపై గురి పెడుతున్నాడు హిట్‌మ్యాన్. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో పాటు దిగ్గజ సారథి సౌరవ్ గంగూలీ రికార్డుపై కన్నేశాడు. సుదీర్ఘ కెరీర్‌లో 266 వన్డేలు ఆడిన రోహిత్.. 10,868 పరుగులు చేశాడు. 11 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు మరో 132 పరుగుల దూరంలో ఉన్నాడు. బారాబతి స్టేడియంలో సెంచరీ బాదిన భారత సారథి.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రేపు జరిగే ఆఖరి వన్డేలోనూ భారీ సెంచరీ బాదితే అరుదైన క్లబ్‌లో చేరిపోతాడు. భారత్ తరఫున వన్డేల్లో 11 వేల క్లబ్‌లో చేరిన బ్యాటర్ల జాబితా చూసుకుంటే.. సచిన్‌తో పాటు సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ ఉన్నారు. 11 వేల మైలురాయిని అత్యంత వేగంగా అందుకున్న క్రికెటర్‌గా కోహ్లీ (10 సంవత్సరాల 302 రోజులు) ఉన్నాడు. వీళ్ల సరసన చేరేందుకు రోహిత్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఆఖరి మ్యాచ్‌తో ఈ క్లబ్‌లో జాయిన్ అవుతాడా? లేదా చాంపియన్స్ ట్రోఫీలో ఆ ఘనతను అందుకుంటాడా? అనేది చూడాలి.

# ఆ బౌలర్‌కు బదులు కుల్దీప్‌నే ఆడించాలి:

రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ యాదవ్ సేవలను ఉపయోగించుకోవాలని భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సూచించాడు. వరుణ్ చక్రవర్తితో పోల్చితే వన్డే ఫార్మాట్‌లో కుల్దీపే మెరుగైన బౌలర్ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. కుల్దీప్‌ను తుది జట్టులో చోటు కల్పించాల్సిందేనని పేర్కొన్నాడు. టి20 ఫార్మాట్‌లో వరుణ్ చక్రవర్తి తిరుగు లేని బౌలర్ అన్నాడు. అయితే వన్డేలకు అతని బౌలింగ్ సరిపోదన్నాడు. అతనితో పోల్చితే కుల్దీప్ వన్డేల్లో చాలా బెటర్ అని అభిప్రాయపడ్డాడు. 2019 వన్డే ప్రపంచకప్‌లో కుల్దీప్ మెరుగైన బౌలింగ్‌తో అలరించిన విషయాన్ని రైనా గుర్తు చేశాడు. త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో వరుణ్ కంటే కుల్దీప్‌ను ఆడిస్తేనే టీమిండియాకు ప్రయోజనంగా ఉంటుందని రైనా పేర్కొన్నాడు.



జై భీమ్ POWER OF PEOPLE

# విశ్వక్ సేన్ ఆవేదన



నిన్న జరిగిన లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్లో నటుడు 30 ఇయర్స్ పృథ్వి మాటలు ఊహించనంత దుమారం రేపాయి. పదకొండు మేకలంటూ ఒక పార్టీ మీద వ్యంగ్యంగా వేసిన సెటైర్ చాలా దూరం వెళ్లి ఏకంగా సినిమాని బ్యాన్ చేయాలని కొందరు పిలుపు ఇచ్చేదాకా తీసుకెళ్లాయి. ఏదో ఆషామాషీగా అనుకుంటే లైట్ తీసుకోవచ్చు కానీ ఇంకా ఇరవై నాలుగు గంటలు గడవక ముందే వేల ట్వీట్లు లైలాకు వ్యతిరేకంగా పడటం షాకింగ్ పరిణామం. దీంతో జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన విశ్వక్, నిర్మాత సాహు గారపాటిలు ప్రెస్ మీట్ పెట్టి జరిగింది వివరించే ప్రయత్నం చేశారు. మనోభావాలు దెబ్బ తిన్నవాళ్లకు సారీ చెప్పారు. పృథ్వి మాట్లాడే సమయంలో తాము చిరంజీవిని రిసీవ్ చేసుకోవడానికి బయటికి వెళ్లామని, ఒకవేళ ఎదురుగా కనక జరిగి ఉంటే ఖచ్చితంగా మైకు లాక్కునేవాళ్లమని విశ్వక్ చెప్పడం చూస్తే అందులో లాజిక్ ఉందనిపిస్తోంది. పైగా తమకు నేరుగా ఎలాంటి సంబంధం లేని ప్రసంగంలో రాజకీయ ప్రస్తావన తెచ్చినప్పుడు తన సినిమాను బలి పశువు చేయడం న్యాయం కాదని ఆవేదన స్వరంతో విశ్వక్ వాపోయాడు.గెస్టుగా వచ్చిన వాళ్ళు ఏం మాట్లాడుతారో ముందే తమకు తెలియదని, అలాంటప్పుడు కంట్రోల్ చేయడం సాధ్యం కాదన్న హీరో, నిర్మాత ఒకరు చేసిన తప్పుకు అందరినీ శిక్షించవద్దని కోరుకున్నారు. ఎలా చూసినా విశ్వక్ సేన్ బాధ పడటంలో అర్థముంది. వాళ్ళ పరిధిలో కట్టడిలో లేని సంఘటనకు నేరుగా టీమ్ ని బాధ్యులను చేయడం సబబు కాదు. అసలు మేకల సీన్ పృథ్వి చెప్పినట్టు సినిమాలో లేదని క్లారిటీ రావడం మరో ట్విస్ట్. ఉద్దేశపూర్వకంగా పొలిటికల్ అజెండాతో కొందరు ఆర్టిస్టులు ఇస్తున్న స్పీచులు చాలా డ్యామేజ్ చేస్తున్నాయి.

# మెగా వేగంతో రావిపూడి సినిమా

సంక్రాంతికి వస్తున్నాంతో మూడు వందల కోట్ల బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్నది ఓపెన్ సీక్రెట్. అఫీషియల్ గా ఇప్పటిదాకా ప్రకటన రానప్పటికీ వేర్వేరు వేదికల్లో, సందర్భాల్లో దీన్ని పదే పదే ఖరారు చేస్తున్నారు.ట్విస్ట్ ఏంటంటే ఇంకా ఫైనల్ వెర్షన్ లాక్ కాలేదట. స్క్రిప్ట్ పని జరుగుతోంది. ఏప్రిల్ లేదా మే నుంచి రెగ్యులర్ షూట్ ఉండొచ్చని సమాచారం. దానికన్నా ముందు ఒక అనౌన్స్ మెంట్ టీజర్ ని ప్రత్యేకంగా షూట్ చేసి అభిమానులకు కానుక ఇవ్వాలనేది రావిపూడి ఆలోచన. ఈ ఐడియా చిరుకు బాగా నచ్చడంతో త్వరలోనే తీయబోతున్నారు. ఇక అసలు విషయానికి వస్తే ఎంత ఆలస్యంగా మొదలుపెట్టినా ఖచ్చితంగా దీన్ని 2026 సంక్రాంతి బరిలో దింపుతానని అనిల్ రావిపూడి ఫిక్స్ అయ్యాడట. అంటే కేవలం ఆరేడు నెలల వ్యవధిలో షూట్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లు అన్నీ చేసేయాలి. వెంకటేష్ తో ఇలా చేసే అదరగొట్టిన అనిల్ ఇప్పుడు అదే ఫార్ములాని చిరు మీద కూడా వాడబోతున్నాడు.భీమ్స్ సంగీతంలో రెండు పాటల రికార్డింగ్ ఆల్రెడీ పూర్తయ్యిందని సమాచారం. నిన్న రాఘవేంద్రరావు దీని టైటిల్ సంక్రాంతి అల్లుడు అని క్యాజువల్ గా అన్నారో లేక నిజంగా టీమ్ మనసులో ఆ పేరు ఉందో ఇంకొంత కాలం ఆగిచూస్తే తెలుస్తుంది. ఈ లెక్కన గత కొన్నేళ్లలో



అత్యంత వేగంగా పూర్తయిన సినిమాగా మెగా రావిపూడి మూవీ నిలుస్తుంది. ఇంకా విశ్వంభర విడుదల తేదీ ఖరారు కాలేదు. మే 9 అంటున్నారు కానీ అఫీషియల్ గా చెప్పే దాకా వేచి చూడాలి. చివరి దశలో దర్శకుడు వశిష్ట పనులు వేగవంతం చేశాడు. ఇది థియేటర్లలో అడుగు పెట్టాక చిరు ఫ్రీ అవుతారు.

# అల్లు అర్జున్ ఓటు ఏ దర్శకుడికి



పుష్ప 2 ది రూల్ ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ సాధించాక అల్లు అర్జున్ తర్వాతి సినిమా ఏంటనే దాని మీద తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఆడియన్స్ లోనూ విపరీతమైన ఆసక్తి పెరిగింది. దానికి తగ్గట్టే బాలీవుడ్ బయ్యర్లు ఇప్పటి నుంచే ఆ ప్రాజెక్టు తాలూకు బిజినెస్ డీల్స్ గురించి ఎంక్వయిరీ చేయడం మొదలుపెట్టారట.నిర్మాత ఎవరో తెలిస్తే అడ్వాన్స్ రూపంలో గాలం వేసేందుకన్న మాట. అయితే బన్నీ ముందు చేయాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ. గుంటూరు కారం తర్వాత ఏడాదికి పైగా మాటల మాంత్రికుడు ఈ స్క్రిప్ట్ మీదే వర్క్ చేస్తున్నారు. త్వరలోనే కొలిక్కి తెస్తారట.అయితే సెట్స్ కు ఎప్పుడు తీసుకెళ్లాలనేది హారికా హాసిని, గీతా సంస్థలు ఇంకా నిర్ణయం తీసుకోలేదని వినికిడి. ఇంకోవైపు అట్లీ అల్లు అర్జున్ కోసం కథను సిద్ధం చేసుకుని పెట్టాడు. ఒకవేళ గ్రీన్ సిగ్నల్ వస్తే వెంటనే మొదలుపెట్టేస్తాడు. లేదూ కొంచెం వెయిట్ చేయాలంటే సల్మాన్ ఖాన్ తో ప్లాన్ చేసుకున్న యాక్షన్ ఎంటర్ టైనర్ తో ప్రొసీడవుతాడు. అట్లీకి బన్నీ ఎస్ చెప్పింది నిజమేనట కానీ ఎప్పటి నుంచి అనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్. లేట్ అయినా పర్వాలేదు పర్ఫెక్ట్ గా ఉండాలనే ఉద్దేశంతో ఐకాన్ స్టార్ ప్రతి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. అందుకే ప్రకటనకే ఇంత టైం పడుతోంది.అభిమానులకు ఇకపై స్పీడ్ పెంచుతానని హామీ ఇచ్చిన అల్లు అర్జున్ కు దాన్ని ప్రాక్టికల్ గా అమలు చేయడం అంత సులభం కాదు. ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో త్రివిక్రమ్ రాసుకున్న స్టోరీ గురించి ఇండస్ట్రీలో గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటిదాకా ఏ ఫాంటసీ మూవీలో లేని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయని చెబుతున్నారు.

# జైల్లోనే సల్మాన్‌కు సుఖమైన నిద్ర



మనిషికి మంచి తిండి, సుఖమైన నిద్ర అత్యంత ముఖ్యమైన విషయాలు. నిద్ర విషయానికి వస్తే.. ఏ వయసులో అయినా సరే కనీసం ఆరు గంటలు పడుకోవాలని వైద్యులు చెబుతారు. ఆ మాత్రం నిద్ర లేకపోతే ఏ పనీ సరిగా చేయలేమని అంటారు. కానీ కొంతమంది మాత్రం తక్కువ నిద్రతోనే యాక్టివ్‌గా ఉంటారు. అన్ని పనులూ సవ్యంగా చేసేస్తారు. ఐతే మరీ రెండు గంటల నిద్రతో సరిపెట్టుకోవడం అంటే ఎలాంటి వ్యక్తికైనా కష్టమే. కానీ సల్మాన్ మాత్రం తాను రోజూ రెండు గంటలు మాత్రమే నిద్రపోతానని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో చెప్పి ఆశ్చర్యానికి గురి చేశారు. "నేను సాధారణంగా రోజుకు రెండు గంటలు మాత్రమే నిద్ర పోతాను. నెలలో ఒక్క రోజు మాత్రమే ఎనిమిది గంటలు పడుకుంటాను. కొన్నిసార్లు సినిమా చిత్రీకరణ సమయంలో సన్నివేశాల మధ్య విరామం వచ్చినప్పుడు కాసేపు కునుకు తీస్తాను" అని సల్మాన్ చెప్పాడు. సల్మాన్ ఎంత బిజీ నటుడైనప్పటికీ నిద్ర అన్నది మనిషికి అత్యంత ముఖ్యమైన విషయాల్లో ఒకటి కాబట్టి.. మరీ రెండు గంటలు నిద్ర పోవడం ఏంటి అని అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.ఐతే తాను వరుసగా రోజూ ఎనిమిది గంటలు పడుకున్న రోజులు కూడా ఉన్నాయంటూ సల్మాన్.. జైల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకోవడం విశేషం. "నేను షూటింగ్‌లు లేనప్పుడు, ఖాళీగా ఉన్నప్పుడు కావాల్సినంత నిద్ర పోతాను. అందుకే జైల్లో ఉన్నప్పుడు హాయిగా 8 గంటలు నిద్రపోయాను. విమాన ప్రయాణాల్లో ఉన్నపుడు, ముఖ్యంగా ఏదైనా సాంకేతిక సమస్య వచ్చి ఆలస్యం అయితే ఆ సమయంలో కూడా నేను ఎక్కువగా నిద్రపోతాను.


# తండేల్ పైరసీ చీకటి కోణాలు




ఇప్పుడు ఇండస్ట్రీ మొత్తంలో జరుగుతున్న చర్చ ఒక్కటే. గేమ్ ఛేంజర్ నుంచి తండేల్ దాకా అసలు హెచ్డీ ప్రింట్స్ పైరసీ దారుల చేతికి ఎలా వెళ్తున్నాయని. ఈ సమస్య తీవ్రంగా మారిపోయి ఏకంగా వసూళ్లకే కోత పెట్టే స్థాయికి చేరుకోవడంతో నిర్మాతలకు హెచ్చరిక గంట మ్రోగింది. ఇవాళ నేను, రేపు మరొకరనే భావన ప్రొడ్యూసర్లలో పెరుగుతోంది.కోట్ల రూపాయల బడ్జెట్, వందలాది మంది కష్టం. నెలలు సంవత్సరాల తరబడి శ్రమ ఇదంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఈ సందర్భంగా బన్నీ వాస్, అల్లు అరవింద్ ప్రెస్ మీట్ ద్వారా కొన్ని కీలకమైన విషయాలు వివరించారు. ఇంతకీ తండేల్ టీమ్ వివరించిన కోణాలేంటో చూద్దాం.పైరసీ ఎడిటింగ్ రూమ్ లో జరగదు. గీతా గోవిందం, టాక్సీవాలా తర్వాత గీతా ఆర్ట్స్ బృందం అలెర్ట్ అయిపోయి సెక్యూరిటీ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది. ఇది అందరు ప్రొడక్షన్ హౌసులు పాటిస్తున్నదే. ఒక్కసారి ఫైనల్ కాపీ బయటికి వెళ్లి థియేటర్ రిలీజ్ కు సిద్ధమయ్యాక అసలు ప్రమాదం మొదలవుతుంది. ఎక్కడో ఇండియా సైబర్ చట్టాల పరిధిలోకి రాలేని దేశాల నుంచి డీకోడ్ చేసి పైరసీ చేస్తున్నారు. ఒకవేళ ఐపి అడ్రెస్ ని పట్టుకున్నా నిమిషాల వ్యవధిలో కేవలం చిన్న నెంబర్ మార్పుతో తిరిగి చెలామణిలోకి తెస్తున్నారు. రెండేళ్ల నుంచి పైరసీ కంట్రోల్ లో ఉండటం వల్ల సైబర్ సెల్ యాక్టివ్ గా లేకపోవడం ఈ పరిణామానికి మరో కారణం.గతంలో వెబ్ సైట్లకు మాత్రమే పరిమితమైన పైరసీ ఇప్పుడు వ్యక్తిగత షేర్ల దాకా వెళ్ళిపోయింది. ముఖ్యంగా వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి యాప్స్ ద్వారా వేగంగా పాకిస్తున్నారు. వీటి అడ్మిన్స్ ని ఇప్పటికే గుర్తించగా డౌన్లోడ్ కాకుండా అవసరమైన చర్యలు మొదలుపెట్టారు.

# 'స్వాగ్' చూపించాడు..

## 'సింగిల్' అవతారమెత్తాడు



విలక్షణ చిత్రాలతో యువ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుడు.. శ్రీ విష్ణు. ముందు క్యారెక్టర్ రోల్స్ చేసినా.. తర్వాత హీరో పాత్రలకు మారి, హిట్లు కొట్టడంతో తన స్థాయి పెరిగింది. శ్రీ విష్ణు సినిమా అంటే ఏదో ఒక వైవిధ్యం ఉంటుందనే భరోసా ప్రేక్షకుల్లో ఉంది. గత ఏడాది అతను 'స్వాగ్' మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. విడుదలకు ముందు ఈ సినిమా మంచి హైపే తెచ్చుకుంది. కానీ ఆ అంచనాలకు తగ్గట్లు సినిమా లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఐతే బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న ఆ చిత్రం.. ఓటీటీలో మాత్రం మంచి ఆదరణ దక్కించుకుంది. కొన్ని రోజుల పాటు ఆ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. థియేటర్లలో సరిగా ఆడకపోయినా.. ఈ స్పందన శ్రీ విష్ణుకు ఆనందాన్ని ఇచ్చే ఉంటుంది. ఈ ఉత్సాహంలో అతను తన కొత్త సినిమాల పనిలో పడిపోయాడు. తన నెక్స్ట్ రిలీజ్‌కు సంబంధించి ఈ రోజు అప్‌డేట్ కూడా వచ్చింది.శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం పేరు ఈ రోజు ప్రకటించారు. 'సింగిల్' అనే ట్రెండ్ టైటిల్ పెట్టారీ చిత్రానికి. సోషల్ మీడియా కాలంలో పెళ్లి కాని వారిని సింగిల్ అని సంబోధిస్తూ కామెంట్లు చేయడం కామన్. ఈ మాట బాగా పాపులర్ అయింది. కాబట్టి ఇది యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే టైటిల్ అనే చెప్పాలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. శ్రీ విష్ణు నుంచి యూత్ ఆశించే అల్లరి ఈ సినిమాలో ఉంటుందనే అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం.

# చిరంజీవి సంచలన వ్యాఖ్యలు

దర్శకుడు రామ్ నారాయణ్ తెరకెక్కించిన "లైలా" సినిమా ప్రీ-రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నిర్మాత సహూ గారపాటి నిర్మించగా, ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవ సందర్భంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, అభిమానులను ఉత్సాహపరిచే విధంగా ప్రసంగం చేశారు. అయితే, ఆయన చేసిన కొన్ని కీలక వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. చిరంజీవి ప్రసంగం సాగుతున్న సమయంలో సభలోని అభిమానులు "జై జనసేన" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అభిమానుల స్పందనను గమనించిన చిరంజీవి కూడా "జై జనసేన" అంటూ స్వయంగా నినదించారు. ఇది ఆయన తొలిసారి బహిరంగ వేదికపై ఈ నినాదాన్ని గట్టిగా పలకడం కావడం విశేషం. చిరంజీవి తన ప్రసంగంలో ప్రజా రాజ్యం పార్టీ గురించి కూడా ప్రస్తావించడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. పలు సంవత్సరాలుగా ప్రజా రాజ్యం పార్టీ గురించి మాట్లాడకుండా ఉన్న చిరంజీవి, ఈ ప్రీ-రిలీజ్ వేడుకలో "ప్రజా రాజ్యం పార్టీ జనసేనగా మారింది" అంటూ వ్యాఖ్యానించారు. చిరంజీవి చేసిన ఈ ప్రకటన అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. 2008లో ప్రజా రాజ్యం పార్టీని చిరంజీవి స్థాపించగా, 2009 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు పోటీ చేసి 18% ఓటు షేర్‌తో 18 స్థానాలను గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో చిరంజీవి తిరుపతి, పాలకొల్లు నుండి పోటీ చేయగా, తిరుపతిలో విజయం సాధించారు. అయితే, 2011లో ప్రజా రాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో పార్టీ ఉనికిని కోల్పోయింది. ఆ తర్వాత చిరంజీవి రాజకీయాల నుంచి దూరంగా ఉంటూ వచ్చారు. తమ్ముడు పవన్ కళ్యాణ్ అప్పుడప్పుడూ ప్రజారాజ్యం గురించి ప్రస్తావించినా, చిరంజీవి ఎప్పుడూ ఈ విషయాన్ని పెద్దగా మాట్లాడలేదు.

